**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 04.05.2017.**

# మహిళా మిత్ర

**సమన్వయ కర్తల మరియు స్వచ్ఛంద సేవకుల అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం**

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు చూపి వారికి తగు రీతిలో న్యాయం చేయాలనే ఉద్దేశంతో ది.13.04.2016న నగర పోలీస్ కమీషనర్ గారు మహిళా మిత్ర అను పేరుతో ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోనే ప్రధమంగా సమస్యల వద్దకే పోలీస్ అనే నినాధంతో ఈ విభాగం పనిచేస్తుంది. ఈ విభాగంలో మహిళలకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తూ, సమాజంలో మహిళలు ఎదుర్కొనే వివిధ సమస్యలకు పరిష్కారం చూపించడానికి మరియు మహిళా హక్కులను కాపాడి, వారికి పూర్తి భరోసా కల్పించేందుకు ఈ ప్రత్యేక విభాగం పనిచేస్తుంది. మహిళల సమస్యలపై పనిచేస్తున్న వివిధ ప్రభుత్వ విభాగాలు, ఎన్.జి.ఓ.లు, మహిళా సంఘాల సభ్యులతో డివిజన్లు మండలాల వారిగా మరియు నగరస్థాయిలో ఈ మహిళా మిత్ర కమిటి ఏర్పాటు చేసి మహిళల సమస్యలను తీర్చడానికి ప్రయత్నం చేస్తారు.

ఈ క్రమంలో భాగంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.యస్ గారి ఆధ్వర్యంలో గత సంవత్సరం ఎప్రియల్ నెలలో ఫన్‌టైం క్లబ్‌లో, మే -2016న గ్రీన్ వ్యాలీ హోటల్, ఒన్‌టౌన్‌లో, డిసెంబర్ నెలలో అలపాటి కళ్యాణమండపంలో, జనవరి - 2017న న్యాక్ కళ్యాణమండపంలలో మహిళా మిత్రపై అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం మరియు ఆయా ఏరియాలలోని మహిళలను మహిళా మిత్ర సభ్యులుగా, సమన్వయ కర్తలుగా ఏర్పాటుచేయుటకు వీలుగా ఆవగాహనా కార్యాక్రమాలు చేపట్టడం జరిగింది.

ఈ రోజు అనగా ది.04.05.2017న గాంధీనగర్‌లోని శ్రీ రామా ఫంక్షన్ హాలు నందు నగరంలో ఏర్పాటు చేసిన మహిళా మిత్ర స్వచ్ఛంద సేవకులకు మరియు విజయవాడ నగరంలోని ప్రతి పోలీస్ స్టేషన్ నుండి ఇద్దరు మహిళా కానిస్టేబుళ్ళను సమన్వయ కర్తలుగా ఏర్పాటు చేసి, వీరందరికి రెండు రోజుల పాటు అనగా ఈ రోజు ది.04.05.2017న మరియు ది.05.05.2017న సమస్యలలో ఉన్న మహిళలకు ఏవిధంగా సాయం చేయాలి, మహిళా మిత్ర అనగా ఏమిటి, చుట్టుప్రక్కల సమస్యలలో ఉన్న మహిళకు ఎటువంటి సాయం అందించాలి మరియు పలు చట్టాలపై విపులంగా తెలపడం జరుగుతుంది.

ఈ క్రార్యక్రమంలో భాగాంగా ఈ రోజున ఉదయం శ్రీ రామా ఫంక్షన్ హాలు నందు నగర పోలీస్ కమీషనర్ గారు, శ్రీమతి చెన్నుపాటి విధ్యగారు, శ్రీ యం.సి.దాస్‌గారు, శ్రీమతి కీర్తిగారు, సామాజిక మాధ్యమ నిపుణురాలు షీబా, నగర డి.సి.పిలు శ్రీ.జి.వి.జి అశోక్ కుమార్‌గారు, క్రాంతిరాణా టాటా గారు, అమర్‌నాధ్ గారు మరియు ఇతర పోలీస్ అధికారులతో పాటు, ప్రతిపోలీస్ స్టేషన్ నుండి సమన్వయ కర్తలుగా ఏర్పాటు చేసిన మహిళా కానిస్టేబుళ్ళు మరియు 92 మంది మహిళామిత్ర సభ్యులు, స్వచ్ఛంద సేవకులు పాల్గోన్నారు.

శ్రీమతి విద్యగారు, నగర పోలీస్‌కమీషనర్ గారు, యం.సి.దాస్ గారు మరియు అధికారులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా మిత్ర సభ్యులకు అవగాహనకొరకు మహిళలకోసం విజయవాడ పోలీసువారు ప్రవేశపెట్టిన వివిధ కార్యక్రమాలు మరియు చట్టాలతో కూడిన మహిళా మిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మొదటగా శ్రీ యం.సి.దాస్ గారు సమన్వయకర్తలు మరియు మహిళా మిత్ర సభ్యులతో మాట్లాడుతూ "మహిళా మిత్ర అనేది నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.యస్ వారి మానసపుత్రిక అని అన్నారు." ముఖ్యంగా మనం మన చుట్టు సమ్యలలో ఉన్న మహిళలను కాపాడుకోవడమే ఈ మహిళా మిత్ర అని తెలిపారు. చాలా మంది మహిళలు తమ సమస్యలను పోలీసులకు తెలపడానికి సంకోచించి అనవసరంగా ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి వారికి మరియు పోలీసులకు మధ్య వారది లాంటి వారు ఈ మహిళా మిత్ర సభ్యులు. మీరు మీ ఏరియాలో సమస్యలలో ఉన్న మహిళల వద్ద కు వెళ్ళి వారికి ధైర్యం కలిగించి/ వారి తరపున వారి సమస్యను పోలీసులకు తెలియజేయడం వంటివి చేసి వారికి రక్షణగా ఉండాలి. ప్రతి ఏరియాలో ఒక మహిళామిత్ర కమిటిని ఏర్పాటు చేయడం. ఆ ఏరియాలో మహిళలకు ఏవైనా సమస్యలు ఉంటే వాటిని ఈ కమిటితో సంప్రందించి సలహాలను తీసుకోవాలి. మరియు నగరంలో అన్ని కమిటిలతో కలిసి శ్రీమతి చెన్నుపాటి విద్యగారి సమక్షంలో ఒక కమిటీ ఉంటుందని తెలిపారు.

చెన్నుపాటి విధ్యగారు మాట్లాడుతూ మహిళా మిత్రలో పార్టీలు,కులం, మతం, ప్రాంతీయ బేదంలేకుండా ఒకే ఒక దేశం భారతదేశం ఉండాలనే ఉద్ధేశంతో ఈ మహిళా మిత్రను మన నగర పోలీస్ కమీషనర్‌గారు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. కుటుంబ బాద్యత ఆడువారిది మాత్రమే కాకుండా మగవారు కూడా బాద్యత వహించాలి. పిల్లలను సమర్ధవంతంగా చదివించి పైకి ఎదిగేటట్లు చూడాలి. ఆడువారికి ఎక్కడయితే అన్యాయం జరుగుతుందో వెంటనే పోలీసువారికి సమాచారం తెలియపరచడం. మంచిమనుష్యులుగా ప్రతిఒక్కరిని మార్చే విధంగా ఈ మహిళా మిత్ర పనిచేయాలని, ఇక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరూ సమాజానికి ఎదోఒక విధంగా సేవచేయాలనే ఉద్ధేశంతో ఇక్కడకు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. మీరందరూ మాతో సహకరించి మీ చుట్టుప్రక్కల సమస్యలలో ఉంటున్న మహిళలకు న్యాయం చేకూరేటట్లు చేయాల్సిందిగా తెలిపారు.

వాసవ్యమహిళామండలి కీర్తిగారు మాట్లాడుతూ వాలంటీర్లుగా పనిచేయడం ఈ మహిళా మిత్ర యొక్క ముఖ్య ఉద్ధేశం. ప్రతి ఏరియాలలో కమిటీలు ఏర్పడినాయి.ఆడువారు మీ ఏరియాలలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా వెంటనే భయపడకుండా ధైర్యంగా పోలీసువారికి తెలియజేయండి. ఈ కార్యక్రమాన్ని ప్రజాఉద్యమంగా తీసుకున్నాము. మీరందరూ మీ చుట్టు ప్రక్కల ఉన్న వారి సమస్యలను ఏ విధంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్ళాలి, ఎటువంటి విషయాలలో వారిని రక్షించాలి వాటి గురించి వివరించారు. ఈ నగరాన్ని మంచి నగరంగా తీర్చిదిద్దటానికి మహిళా మిత్ర పనిచేస్తుంది అని తెలియజేశారు.

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.యస్ గారు మాట్లాడుతూ.... మహిళలు తాము ఎదుర్కోనే సమస్యలపై ధైర్యంగా పోరాడాలి అని తమపై తాము పూర్తి విశ్వాసం కల్పించుకోవాలని, స్త్రీ విధ్యకు ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలని ఉద్ఘాటించారు.

స్త్రీలు తమ రక్షణకు సంభందించిన చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. తాము ఎప్పుడైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే పోలీసు దృష్టికి తీసుకెళ్ళాలని అన్నారు. ఇందుకోసం ఇప్పటివరకు ఈ మహిళా మిత్ర గూరించి చాలా అవగాహనా సదస్సులు జరిగినాయి. ఇక నుండి ఇవి కార్యరూపం దాల్చాలి. మహిళా మిత్ర అంటే ఒక యజ్ఞంలాగా సాగాలని కోరారు. ఇందులో ఉన్న ప్రతి సభ్యులు ఎంతో స్నేహబావంతో తోటి మహిళలకు సహకరించాలిని తెలిపారు. ఈ విజయవాడ నగరంలో ఏ మహిళకూడా వివక్షకు గురికాకుడదు. ఇప్పుడు మహిళా మిత్రలో ఉన్న ప్రతి సభ్యులకు ఒక ప్రత్యేకత ఉందని, ఒక సంస్థను ప్రారంభించే సమయంలో ఉండే సభ్యులను వ్యవస్థాపక సభ్యులు అంటారని, మీరందరూ మహిళా మిత్ర యొక్క వ్యవస్థాపక సభులని తెలిపారు. మిమ్మల్ని అందరూ మహిళా మిత్ర వ్యవస్థాపక సభ్యులుగా గుర్తుంచుకుటారని అభినందించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని కాలనీలలోని ప్రతి కాలనీకి ఒక మహిళా మిత్ర కమిటి ఉండాలని వారు ప్రతి వారం ఒక సమావేశం ఏర్పర్చుకుని ఆ సమావేశంలో ఆ కాలనీలలో ఉన్న మహిళల సమస్యల గురించి చర్చించుకోవాలి. మరియు ఆ సమస్యల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

మీరు ఉంటున్న ఏరియాలలో ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న వెంటనే డయల్ 100కు గాని లేదా మీ దగ్గరలోని పోలీసులకు గాని సమాచారాన్ని చేరవేయాలి. ఈ విధంగా ప్రతి ఒక్కరిలోను మార్పురావాలి. ప్రతిఒక్కరూ మీ చుట్టుప్రక్కల ఎటువంటి అన్యాయం జరిగినా వెంటనే స్పందించి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలి. నాగరికత సమాజంగా పోలీసులతో మమేకం అవ్వాలి. నేరరహిత సమాజ స్థాపననే మనందరి ద్యేయం అని తెలియజేశారు.

శ్రీ రాధాకృష్ణరాజు, పబ్లిక్‌ప్రాసిక్యూటరు, వివిధ అధికారులు వివిధ చట్టలు అంశాలపై , మహిళా మిత్ర వాలంటీర్లకు అవగాహన కల్పించారు. సభ్యులు వ్యక్తపరిచిన పలు అనుమానాలకు పూర్తి వివరణ ఇవ్వడం జరిగింది. ది.05.05.2017న రెండవ రోజు అవగాహన కార్యక్రమం పలు అంశాలపై సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుంది.

---xx----